

## జనం కోసం జేపి
## సురాజ్యయాత్ర

# మధ్యతరగతి ప్రజల కోసం జేపి

### మన సమస్యలు వినడానికి వస్తున్నారు
### చెప్పడానికి రండి



లోక్‌సత్తా
ప్రజలే ప్రభువులు



# జనం కోసం జేపి
# సురాజ్యయాత్ర

రూపాయి బియ్యం తినలేం..
50 రూపాయలకు బియ్యం కొనలేం
మున్సిపల్ నీళ్లు తాగలేం..
మినరల్ వాటర్ కొనలేం
ఇందిరమ్మ ఇళ్లలో ఉండలేం..
కలల ఇళ్లు కట్టుకోలేం
పిల్లల్ని ప్రభుత్వబడికి పంపలేం..
కార్పొరేట్ ఫీజు కట్టలేం
ప్రభుత్వాసుపత్రులకు పోలేం..
కార్పొరేట్ బిల్లులు కట్టుకోలేం
సిటీ బస్సుల్లో వెళ్లలేం..
బండికి పెట్రోల్ కొనలేం
రోడ్లు, డ్రైనేజీ బాగా లేవని గొణుక్కుంటాం..
స్థానిక పాలన గురించి నిలదీయలేం
మహిళల భద్రత గురించి గొణుక్కుంటాం..
పోలీసులు, న్యాయం మారాలని డిమాండ్ చేయలేం
అవినీతి పోవాలంటాం..
మనవాడు లంచం తీసుకుంటే మౌనంగా ఉంటాం
దేశం మారాలి అంటాం..
ఓటు వేయకుండా ఇంట్లో కూర్చుంటాం

## ఎందుకంటే..మనం మిడిల్ క్లాస్

సంక్షేమ పథకాల భారాల్ని పన్నుల రూపంలో
ప్రభుత్వాలకి చెల్లించేది ఎక్కువగా మనమే.
ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చేది మన డబ్బుతోనే.
ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు సహా ప్రజా ప్రతినిధులకు
సకల సౌకర్యాలు, విలాసాలు, విహారాలు మన ట్యాక్స్ డబ్బుతోనే.

మధ్యతరగతి ఉద్యోగులు, చిరు వ్యాపారులు, చిన్న పరిశ్రమలవారికి
ప్రభుత్వం నుంచి పన్నుల బాదుడే తప్ప..
పన్నులకు తగ్గ సేవలు అందడం లేదు.

* మధ్యతరగతికి ఎదిగే అవకాశాలు దక్కాలంటే ఏం చెయ్యాలి?
* ప్రభుత్వ విధానాల్లో ఎలాంటి మార్పులు రావాలి?
* అవినీతి లేకుండా, ఇంటి ముందు ప్రభుత్వం, కంటి ముందు పాలన రావాలంటే ఏం చేయాలి?

చర్చిద్దాం రండి..

లోక్ సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ్..
పార్టీలకతీతంగా మన సమస్యలు తెలుసుకోవడానికి,
మనతో చర్చించడానికి, అందరికీ ఆమోదయోగ్యమైన,
వెంటనే అమలు చేయగల పరిష్కారాలు సాధించడానికి,
మనతో కలిసి మార్పు కోసం పోరాడటానికి మన దగ్గరకు వస్తున్నారు.

జనం కోసం జెపి చేస్తున్న ఈ సురాజ్య యాత్రలో పాల్గొందాం.
మంచి మార్పుకి పునాది వేద్దాం.

లోక్‌సత్తా
ప్రజలే ప్రభువులు



# జెపి తో కనెక్ట్ అవండి

మన సమస్యల పరిష్కారం కోసం పార్టీలకి అతీతంగా,
చర్చలు కార్యక్రమాల్లో ముమ్ముందూ భాగమవుదాం...
మార్పుని సాధించుకుందాం....

లోక్ సత్తా వ్యవస్థాపకులు డా. జయప్రకాష్ నారాయణ్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. సామన్య మధ్యతరగతి కుటుంబం లో పుట్టి, దేశానికి సేవ చేయాలనే ఆలోచనతో వైద్యవృత్తిని వదిలి IAS కు వచ్చారు. 16 ఏళ్ళు IAS అధికారిగా నభూతో అన్నట్లు తెలుగునాట పలు జిల్లాలలో సేవలు అందించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ లో 8,000 మంది నిర్వాసితులకు శిక్షణనిప్పించి ఉద్యోగాలు అందించటం నుంచి ప్రకాశం జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు పైగా, ఎకరాకు కేవలం రూ.2,000తో సాగునీరు అందించటం వంటి వాటి దాకా, అసమాన విజయాలను సాధించి చూపారు. ఎంత నిజాయితీ, సామర్ధ్యం ఉన్నా, వ్యవస్థ సక్రమంగా లేనందున 20 శాతం ఫలితాలను మాత్రమే సాధించగలుగుతున్నానని భావించి, 80 శాతం ఫలితాలను సాధించే వ్యవస్థ నిర్మాణం కోసం ఐఏఎస్ కు రాజీనామా చేసి రాజకీయ, పాలనా సంస్కరణల కోసం లోక్ సత్తా ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలం కూడా తీసుకోని ప్రజల కలెక్టర్ జేపీ. పెన్షన్ గురించి కూడా ఆలోచించకుండా పదవికి రాజీనామా చేశారు.

పార్లమెంటులో ఒక్క సభ్యుడు కూడా లేకుండా లోక్ సత్తా ఉద్యమం ద్వారా దాదాపు 16 పెద్ద సంస్కరణలను సాధించారు. విద్యను, ఆరోగ్యాన్ని రాజకీయానికి కేంద్రబిందువు చేయడానికి పునాది వేశారు. ఇప్పటి దాకా రెండు లక్షల మంది యువతీ యువకులకు ప్రజాస్వామ్య సంస్కరణలపై ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్(F.D.R), లోక్ సత్తా ద్వారా శిక్షణనిచ్చారు. పెట్రోల్ బంకుల్లో కల్తీలను అరికట్టడం దగ్గర్నుంచి ఉన్నత న్యాయస్థానాల్లో జడ్జీల నియామకాల వరకూ, గత 20 ఏళ్లుగా ఉద్యమకారునిగా, పార్టీపరంగా, పార్టీలకతీతంగా జేపీ చేసిన కృషి వల్ల ఈ దేశానికి కొన్ని లక్షల కోట్ల లాభం చేకూరింది. 2జీ స్కామ్ లో లైసెన్సులు రద్దు చేయించి, వేలం పద్ధతి తేవడం వలనే కనీసం రూ.4 లక్షల కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరింది. రైతులు, యువత, మహిళలు, బీసీలు, దళితులు అపారంగా లాభపడ్డారు. లోక్ సత్తా కృషి, సాధించిన విజయాల గురించి సంస్థ ప్రచురణల్లో, ఈ వెబ్ సైట్లలో చదవచ్చు.

www.fdrindia.org, www.youthforbetterindia.com

మన సమస్యల పరిష్కారం కోసం, అందరికీ ఎదిగే అవకాశాలను కల్పించటం కోసం, మనదేశాన్ని గొప్ప దేశంగా నిలపడం కోసం, అవినీతి, పేదరికం, వివక్ష లేని సమాజం కోసం, 'యూత్ ఫర్ బెటర్ ఇండియా' కార్యక్రమాల్లో తప్పక పాల్గొనండి. వివరాలకు..

www.facebook.com/jploksatta www.twitter.com/jp-loksatta

**మనం కాకపోతే ఇంకెవరు? ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?**

**407, Tulips Apartment, Opp Erramanzil, Hyderabad**